# ఒక ప్రభాకరుడు - రెండు పద్మాలు -

నాలుగేళ్లనుండి దేవస్థానం పోస్టాఫీసులో పనిచేస్తున్న పద్మినికి ఒకసారి ఒక వ్యక్తి వ్రాసే వుత్తరాలను చూడాలని బుద్ధి పుట్టింది. అలాచేయడం సభ్యతతో కూడిన పనికాదని ఆమెకు తెలుసు. కాని ఆ వ్యక్తి ప్రవర్తన ఆమెలో 'బ్రహ్మాండా'శ్చర్యాన్ని కలిగించింది. ఆ విచిత్రవ్యక్తి ఎవరో. అతను వ్రాసేదేమిటో తెలుసుకోవాలనే కుతూహలం ఆమెలో ప్రబలింది. మామూలుగా ఆ వ్యక్తి ప్రవర్తించినంతే ఆమెచేసేపని క్షమించరాని నేరం అని ఆమే ఒప్పుకొంటుంది. అతను ప్రతిరోజూవచ్చి ఆమె పని చేసే ఆఫీసులో కార్డూ, కవర్లూ కొని పోస్తూ వుంటాడు. రోజూ ప్రొద్దున్నే రాసిన కవర్లను పోస్టుచేస్తూ వుంటాడు. ఈవిధంగా రోజూ వుత్తరాలను పోస్టుచేసేవారిని ఇంతవరకూ ఆమె చూడలేదు. అందుకే పద్మిని అతన్నిచూచి ఆశ్చర్యపోయింది. అతని వ్యక్తిగత జీవితంలోకి తొంగిచూడా లనిపించిందామెకు. అతను పైకి చదువుకొన్న వాడిలా కనిపిస్తున్నాడు. అతను డబ్బువిషయంలో చాలా పరాగ్గా వుంటాడు. ఒక్కొక్కప్పుడు రూపాయి కవరు కొని అయిదురూపాయిల నోటు ఇచ్చేసి వెళ్ళి పోతూ వుంటాడు. ఆమె పిలిచి ఇచ్చేస్తూండేది. అతనేదో మనోవ్యధతో బాధపడుతున్నట్లు కనిపించాడామెకు. ఇటువంటి వ్యక్తి జీవితంలో ఏదో చెప్పలేని నిగూఢ విషయం వుండి వుంటుంది అని అనుకొంది పద్మిని. ఎవరికే చిన్న బాధ కల్గినా చూచి సహించలేక అది నివారిస్తే గాని నిద్రపట్టని పద్మినికి అతనినిగూర్చి తెలుసుకోవాలనే పట్టుదల హెచ్చింది.

ఒకరోజు ఉదయం అలవాటుప్రకారం అతనువచ్చి పోస్టుచేసి పద్మినికేసి ఒకసారి చూశాడు. ఆ సమయంలో ఆమె అతనికేసి చూసింది. అందగాడే అనుకొంది పద్మిని. అతను వెళ్ళిపోగానే బాక్సు తాళం తీయడానికి వెళ్ళింది. మళ్ళీ ఒకసారి ఆలోచించింది-తనుచేసేపనిచాలా హేయంగానూ, అసభ్యకరంగానూ కనిపించింది. 'ఛీ, ఒకరి వుత్తరం తను చూడడమేమిటి!' అనుకొంది. తనమీద తనకే అసహ్యమేసింది. అతను కవరు ఇవ్వాళే వేయటంవల్ల పైనేవుంది. సరిగా అంటించక పోవడంవల్ల లోపలి కాగితం బయటికి తొంగిచూస్తోంది. 'ఎంత నిర్లక్ష్యం' అనుకొంటూ పద్మిని దాన్ని అంటించడానికి ఆ కవరుతీసింది. అనుకోకుండా ఆమెకళ్ళు లోపలి కాగితం పైకి పోయాయి. దానిమీదవున్న అక్షరాలు చూడగానే ఆమె శరీరమంతా ఒకసారి వణికి పోయింది. లోకం అంతా 'గిర్రు'న తిరగడం మొదలుపెట్టింది. కవర్ని జాగ్రత్తగా దాచి కుర్చీలో కూలబడింది. ఎలాగో ఆవేళ పని పూర్తిచేసుకొని, ఆఫీసునుంచి యింటికి చేరింది. దారిపొడుగునా ఆమె మనసు మనసులో లేదు. గదిచేరి కుర్చీలో కూర్చొని కవరు పైకితీసింది. జాగ్రత్తగా లోపలి కాగితం తీసింది. దానిమీద ఒకవైపే అక్షరాలు వ్రాసివున్నాయి. ఆమె గుండె ఒకసారి వేగంగా కొట్టుకొంది. ఇందాక తను దిగ్భ్రాంతిలో చూచిన అక్షరాల్ని మళ్ళీ ఒకసారి చదువుకొంది. 'ప్రియమైన పద్మా' అనే సంబోధనతో ఆ వుత్తరం వ్రాయబడి వుంది. 'నిస్సందేహంగా తనకే వ్రాశాడు. అతనికి తన పేరెలా తెలుసు!' ఆయితే ఇన్నాళ్ళనుండి అతను తనకేనా వుత్తరాలు వ్రాస్తూంట! ఇన్నాళ్ళూ అతను మంచివాడనే అనుకొంది పద్మిని. ఆమె కిప్పుడర్థమైంది అతను రోజూ ఎందుకు వుత్తరాలు వ్రాస్తున్నాడో!... ఎందుకు డబ్బు మర్చిపోతున్నాడో...ఎందుకు 'అదోలా' చూస్తున్నాడో! ఇది అన్నమాట అతని ప్లాన్. ఎంత తెలివైన వాడీ!' ఆలోచించడం మాని పద్మిని మిగతా వుత్తరాన్ని చదవడం ఆరంభించింది. అందులో యిలావుంది. "నా జీవితాన్ని అంధకారంలోకి నెట్టి నువ్వు వెన్నెల వెలుగులో, సుదూర స్వర్గలోకంలో విహరిస్తున్నావా" ఒక్కసారి నా దగ్గరకు రావా! నాకు ఆనందాన్ని అందింపవా! ఎన్నాళ్ళు ఈ విధంగా ఒంటరి జీవితాన్ని గడపమంటావు! కన్నులారా నిన్ను ఒక్కసారిచూడనీ! మనసారా నీతో ఒకసారి మాట్లాడాలనుకొంటున్నాను! ఇన్ని యుగాల వియోగాన్ని నేను భరించలేను. ఎన్ని జన్మల తపఃఫలమో నువ్వు! నీ సముఖంలో యుగంక్షణంగా, నీ పరోక్షంలో క్షణంయుగంగా గడిచే నాకు నీ దర్శన భాగ్యం ఎప్పుడు కలుగుతుందో! కనిపించు దేవీ ఒకసారి. నీదివ్యరూప సాక్షాత్కారంతో నన్ను పునీతుణ్ణి చెయ్యి. యిట్లు,

నిరంతరం నీకోసం నిరీక్షించే నిర్భాగ్యుడు,
నీ ప్రభాకర్..."

పద్మిని స్తంభించిపోయింది. ఈ విధంగా సిగ్గులేకుండా తనకి వుత్తరాలువ్రాసే అతనికి గట్టిగా బుద్ధి చెప్పాలనుకొంది. ఆమె ఆవుత్తరాన్ని కోపంతో చింపివేసింది. వెళ్ళి విశ్రాంతికోసం మంచం వాల్చుకొని పడుకొంది. ఆమె తొందరలోను, కోపంలోను ఒక చిన్న పొరపాటుచేసింది. ఆ కవర్ మీద వున్న అడ్రెస్ చూడలేదు. అది చూసే ఆమె అటువంటి నిర్ధారణకివచ్చి వుండేది కాదేమో!

## 2

మర్నాడు ప్రొద్దున్నే ప్రభాకర్ వచ్చి ఉత్తరాన్ని పోస్టుచేస్తున్నాడు. పద్మిని చూస్తూనేవుంది. ఆమె రోషసంరంభం కరిగింది. అంత 'పెద్దమనిషి'ని ఇక్కడ దులిపేస్తే ఏం బాగుంటుంది? నలుగురూ చేరి 'ఏమిటి జరిగింద'ని ప్రశ్నిస్తారు. తనకు జరిగిన అవమానం నలుగురినోళ్ళలోనూ పడితే తనకు మాత్రం ఏం బాగుంటుంది? జరిగేదేదో బయటివాళ్ళకి తెలియకుండా రహస్యంగా, నిశ్శబ్దంగా జరగాలి అనిఅనుకొంది. అతని చిరునామా తెలుసుకొని యింటికివెళ్ళి గట్టిగా అడగాలనుకొంది. ఇందాక అతను వేసిన వుత్తరంకూడా చూడాలని అతను వెళ్ళిపోగానే పోస్టుబాక్సు ఓపెన్‌చేసి, కవర్ తీసింది. అప్రయత్నంగా ఆమెకళ్ళు ఎడ్రెస్ మీదకు వెళ్ళాయి. 'శ్రీ. ప్రభాకర్, లెక్చరర్, రూం నెంబర్ నలభై అయిదు, పెద్ద కాపువీధి, తిరుపతి,' అని వుంది. ఆమెకి మతే పోయింది. 'తనకుతానే వుత్తరాలు వ్రాసుకొనే పిచ్చివాళ్లుకూడా ఈలోకంలో వుంటారా? ఈ వుత్తరంలో ఏమి వ్రాసి వుందో!' అనుకొంది పద్మిని.

యింటికివెళ్ళగానే కవర్ చింపి చదవడం ఆరంభించింది. అదే దస్తూరి. ఈసారి ఉత్తరం 'ఆరాధనీయులైన శ్రీవారికి, మీ పద్మావతి వ్రాయునది' అని మొదలైంది. 'ఈపద్మావతి ఎవరు? ఆ పేరుతో తనకు తానే ఈ ప్రభాకర్ ఎందుకు వ్రాసుకొంటున్నాడు?' మున్నగు ప్రశ్నలు ఆమెను వేధించసాగాయి. ఎలానో మనస్సును ఓరడించి మిగిలినవుత్తరం చదివింది. ఆ వుత్తరంలో ఎక్కువేమీ లేదు. ఇప్పుడు కలుసుకోవడం సాధ్యం కాదని, ఒకవేళ సాధ్యమైతే తప్పకుండా వచ్చి కలుసుకొంటానని భార్య పద్మావతి వ్రాసినట్లుగా తనకి వ్రాసుకొన్నాడు ప్రభాకర్. అంతే ఆ వుత్తరం సారాంశం. అనవసరంగా అతనిని అపార్థం చేసుకొన్నానని బాధ పడింది పద్మిని. అతనిమీద అంతకు ముందువున్న దురభిప్రాయం పోయి జాలి కలిగిందామెకు. అతనిని కలుసుకొని, తను చేసిన పనికి క్షమాపణ చెప్పుకోవాలనుకొంది.

## 3

ఆ రోజు ఆదివారం. ఏమీ తోచక తన గదిలో అటూ ఇటూ పచార్లు చేస్తున్నాడు ప్రభాకర్. ఆదివారంనాడు పోస్టు ఏమీ లేకపోవడంమూలాన అతనికి మతిపోయినట్టుగా వుంది. ఏ ఒక్కరోజు అయినా పోస్టు చెయ్యకపోయినా, రాకపోయినా అతనికి మనసులో మనసు వుండదు. (తను రాసినదే అయినా అవి చదువుకొని మురిసిపోతాడు.) ఇంత అస్థిరమైన మనస్సుతో అంత పెద్ద ఉద్యోగం ఎలా చేస్తున్నాడో ఆ భగవంతుడికే తెలియాలి. జీవితంలో పెద్దపెద్ద 'షాక్స్'ని తట్టుకోలేని 'సెన్సిటివ్' మనుష్యుల్లో అతనొకడు. కీ యిచ్చి వదిలిన చిన్న ఆటవస్తువులా రోజూ కాలేజికి వెళ్లివస్తుం

టాడు. అన్నిపనులు యాంత్రికంగా చేస్తూ వుంటాడు. అతని హృదయ మెప్పుడో బండ బారిపోయింది. అతని మానస-అజంతాలోని అనుభూతుల విశ్వకళ్యాణాన్ని పలించే శిల్పాలు శిథిలాలుమాత్రం మిగిలిపోయాయి. అప్పుడప్పుడు స్నేహితులతో కబుర్లు చెప్తు తున్నప్పుడు, అగ్నిపర్వతంమీద కురిసే హరి విల్లులా అతను పెదవులపై చిరునవ్వు నిలుపు తాడు, కాని గుండెల్లో ప్రవహించే 'లావా' గుఱుకు రాగానే అది కాస్తా మాయమౌతూ వుంటుంది. అతని జీవితకావ్యంలోని కాంతి పుటలన్నీ చిరిగిపోయాయి... మిగిలిన దల్లా చీకటి. అతనికి వర్తమానంలో ఉత్సాహం కాని, భవిష్యత్తులో ఆశకాని లేదు. అత డొక జీవచ్ఛవం. అతని బ్రతుకు నిస్సారం.

'తనకి పునర్జన్మ ఇచ్చేవారెవరైనా వున్నారా? తన శూన్య జీవిత గగనంలో సుధాపూర్ణ స్వర్ణహాసం ఒకటి విస్పష్టంగా ప్రకాశించి తనలో జీవంపోసి మళ్ళీ మనిషిని చేయగలదా? అటువంటి వ్యక్తి ఈ లోకంలో ఎక్కడవుంది?' అని ఆలోచిస్తున్న ప్రభాకరానికి గణగణ మ్రోగే కాలింగ్ బెల్ ఈ లోకంలోకి మేలుకొలిపింది. 'ఎవరై వుంటారా' అని అనుకొంటూ, "కమ్ ఇన్" అన్నాడు. తలుపు త్రోసుకొని యౌవనంలో వున్న ఒక స్త్రీ లోపలికి ప్రవేశించింది. ఆమెను చూచి ఆశ్చర్యపోయాడు ప్రభాకర్. తన కళ్ళని



# ఒక ప్రభాకరుడు

తానే నమ్మలేకపోయాడు. ఆమెలో అతనికి పద్మ పోలికలు కనిపించాయి. తన పద్మ తనకోసం తిరిగి వచ్చిందనుకొని గబ, గబా అడుగులు వేసుకొంటూ దగ్గరకు వెళ్ళి "పద్మా" అని బిగ్గరగా అరిచాడు. ఆమె కొంచెం ధైర్యం తెచ్చుకొని, కొంచెం వెనక్కి వెళ్ళింది.

"నేను మీ పద్మను కాను. పోస్టాఫీసులో పనిచేస్తున్నాను. నా పేరు పద్మిని" అంది తనంతట తానే అతనికి పరిచయం చేసుకొంటూ.

ప్రభాకర్ కళ్ళనుండి మైకపు తెర తొలగిపోయింది. "ఆ! సారీ, ఇలా రండి. కూర్చోండి. మీరు మరోలా అనుకోవద్దు. పొరపాటు జరిగిపోయింది. నన్ను క్షమించండి" అన్నాడు ఆమెను ఆహ్వానిస్తూ.

"ఎంత మాట! మీరే నన్ను క్షమించాలి, తొందరపడి చేయకూడని పని ఒకటి చేసినందుకు" అంది పద్మిని.

"నేను మిమ్మల్ని క్షమించడమా! అటువంటి పని మీరు చెయ్యనేమిటి? నాకేమీ అర్థం కావడంలేదు" అన్నాడు ప్రభాకర్ ఆశ్చర్యపోతూ.

"మీ వింత ప్రవర్తన మిమ్మల్ని గూర్చి తెలుసుకోవాలనే ఉత్సాహాన్ని కలిగించింది నాలో. అందువల్ల మీరు వ్రాసే ఉత్తరా లేమైనా పరాకరిస్తాయని ఒకరోజున మీరు పోస్టుచేసిన కవరు తెరిచి చదివాను. అందులో నన్ను సంబోధిస్తూ వ్రాశారనుకొని మొదట నాకు ఎక్కడలేని కోపంవచ్చింది. తరువాత మరోక కవరుకూడ చదివాను. దానితో నా అభిప్రాయం మారింది" అంది పద్మిని. ప్రభాకర్ ఏమీ మాట్లాడలేదు.

కొన్ని క్షణాలు మౌనంగా దొర్లిపోయాయి. ప్రభాకర్ ఏదో ఆలోచిస్తున్నాడు. ఆమెను ఏమనడానికి నోరు రావడంలేదు.

"మీరు ఏమీ అనుకోకపోతే మిమ్మల్ని ఒక ప్రశ్న అడుగుతాను. జవాబు చెప్తారా?" అడగలేక అడగలేక అడిగింది పద్మిని.

"అడగండి. సాధ్యమయితే చెప్తాను" అన్నాడు ప్రభాకర్.

"అసలు మీరలా ఉత్తరాలు వ్రాయడానికి ఏమిటి కారణం?"

"అదా! అదంతా ఒక పెద్ద గాథ" అని ఒక సుదీర్ఘమైన నిట్టూర్పు విడిచాడు—

"మనిషి దేనిని అత్యధికంగా ప్రేమించకూడదు. ఎందుచేతనంటే ఒకవేళ అది విధివశాత్తు మనకు దూరమైతే మన వేదన అనివార్యమయిన దవుతుందని ఒక తత్వవేత్త అన్నాడు. తెలిసి కూడా, నాలోని బలహీనతే కారణమేమో—నేను ఒకర్ని అతిగాఢంగా ప్రేమించాను. ఆమే పద్మావతి. నా భార్య. ...కాదు...నా ప్రాణం" ఆగాడు ప్రభాకర్. అతని కన్నుల్లో నీరు తిరిగింది. ఆమె [illegible] అటు తిరిగాడు. "పద్మ కూడా నన్ను ఎంతగానో ప్రేమించింది. ఊర్వశికూడా పురూరవుణ్ణి అంతగా [illegible]

అటువంటి మా దాంపత్యాన్ని చూచి ఓర్వలేక ఏ క్రూరవిధో నా పద్మను నాకు శాశ్వతంగా దూరం చేసింది. ఆ ఆఖరి దృశ్యం ఇంకా నా కళ్ళముందు నిలిచివుంది. ఆమెకు జబ్బుచేస్తే పుట్టింటికి వెళ్ళింది. తర్వాత నన్ను రమ్మంటూ ఉత్తరం వచ్చింది. కాలేజీకి సెలవుపెట్టి—ఆ సెలవైనా ఎంతో బ్రతిమాలుకొంటేనేగాని ఒక పట్టాన ఇవ్వలేదు ప్రిన్సిపాల్—వెళ్ళాను. నన్ను చూసి కళ్ళల్లోకి లేనిఉత్సాహం తెచ్చుకొని "ఇంకా వుంటారా" అంది. "రేపే వెళ్ళిపోవాలి" అన్నాను బాధగా. "వెళ్ళిపోతారా? అక్కడికి వెళ్ళాక రోజూ ఉత్తరాలు వ్రాస్తూ వుండండి. మరచిపోకండి" అని వేడుకొంది. అదే ఆమె చివరిసారి నాతో మాట్లాడడం. ఆ సాయంత్రం నేను వెళ్ళిపోయిన తర్వాత రాత్రి 9 గంటలకు ఆమె కన్నులు మూసింది. ఆమె బ్రతికి వుండగా ఆమె కోరిక చెల్లించలేకపోయాను. పాపిష్టివాణ్ణి. నేను వచ్చేసినందుకు ఆమె ఎంతబాధపడిందో!" పద్మినివైపు చూశాడు ప్రభాకర్. ఆమెకళ్ళు చెమ్మగిల్లాయి. ప్రభాకర్ తిరిగి చెప్పడం మొదలుపెట్టాడు.

"ఆమె ఆఖరిసారి నన్ను కోరిన కోరికను యిప్పుడు చెల్లిస్తున్నాను. ఆమెకు రోజూ ఉత్తరాలు వ్రాస్తూనే వుంటాను. ఒకొక్కప్పుడు ఆమె దగ్గరనుండి వచ్చినట్లు వ్రాసి పోస్టుచేస్తుంటాను. అది చదివి ఆమే వ్రాసిందనుకొని ఆనందిస్తుంటాను. నాకదొక వదులుకోలేని పిచ్చి అలవాటయిపోయింది. ఏమిటో ఈ మధ్య మతిమరపుకూడా ఎక్కువైపోతోంది. నాలో క్షణ క్షణం సహనం క్షీణిస్తోంది. ఏంచేయాలో తోచడంలేదు" అన్నాడు ప్రభాకర్ ఉన్నదున్నట్లు వివరిస్తూ. ఆ విధంగా ఉత్తరాలే వ్రాసుకోకపోతే ఈ కాస్త మనశ్శాంతి కూడా లేక ప్రభాకర్ ఈపాటికి ఏ 'ల్యూనటిక్ ఎసైలం'లో వుండేవాడ'నుకొంది పద్మిని.

"మీవాళ్ళ దగ్గరకు వెళ్ళి మనస్సు కుదుటపడేవరకు విశ్రాంతి తీసుకోండి. "మీవాళ్ళెక్కడున్నారు?" అంది పద్మిని తనకు తెలిసిన సలహానిస్తూ. ప్రభాకర్ నవ్వాడు.

"'నా' అనేవాళ్ళు ఎవరూలేరు నాపద్మ తప్ప. ఇప్పుడు ఆమె కూడా లేదు. మా బాబయ్య నన్ను పెంచి పెద్దచేసి చదువు చెప్పించాడు."

ఆ మాట విని ఆమెమనస్సు మరింత క్షోభించింది. అతని స్థితికి ఆమె హృదయం ద్రవించింది. "ఎలా చేస్తే ఈయన తిరిగి మనిషిగా అవుతాడు? అసలిటువంటి మనిషితో ఎలా మసలడం?" అనే ఆలోచనల్లో పడింది పద్మిని.

"ఇక వెళ్ళివస్తానండీ రేపు వస్తాను" అంటూ పద్మిని వెళ్ళిపోయింది. తలుపులు చేరవేసి పడకకుర్చీలో పడుకొన్నాడు ప్రభాకర్.

## 4

ప్రొద్దున్నే ఏడుగంటలకి ప్రభాకర్ యింటికి వెళ్ళింది పద్మిని. అతనింకా నిద్రపోతున్నాడు. బాలభానుని లేత అరుణకిరణాలు అతని శరీరంమీద వాలుతున్నాయి. "ప్రభాకరుని" మనువెచ్చని స్పర్శకు పులకించి, వికసించిన తెల్లని పద్మంలా చిరునవ్వు నవ్వింది పద్మిని అతనిని చూచి. తలుపులు తీసి వంటింట్లోకి వెళ్ళింది. సామానులన్నీ బూజుపట్టివున్నాయి. అవన్నీ తీసి శుభ్రంగా తోమింది. కుంపటి వెలిగించి నీళ్ళుపెట్టింది. తను వచ్చేటప్పుడు తనపాలవాణ్ణి ఇక్కడకు రమ్మని చెప్పింది. తను బజార్లో కాఫీపొడి, పంచదార క్రిందటిసాయంత్రం కొన్నవి తెచ్చింది—అయిదు నిమిషాలలో కాఫీ తయారైంది. ఇదంతా ఆమెందుకు చేస్తోంది అనే సందేహం ఆమెకు రాలేదు. నిస్సహాయుడైన అతనికి చేయూతనిచ్చి జీవితాన్ని జయించేటట్లు చేయాలని ఆమె ఈ కార్యక్రమానికి పూనుకొంది. అతనిని తిరిగి ఒక మనిషినిచేయాలని ఆమె దీక్ష. అంతే. ఆమెకింకో ఉద్దేశమే (!) లేదు.

ప్రభాకర్ నిద్రపోతున్న గదిలోకి వచ్చి చూసింది పద్మిని. అతను అప్పుడే లేచి కూర్చొంటున్నాడు. పద్మినినిచూచి ఆశ్చర్యపోయాడు, తనగదిలో ఉదయించిన ఉషాదేవిలా మెరిసిపోతున్నది. బ్రష్మీద పేస్టు వేసుకొంటూ, "ఎప్పుడువచ్చావు పద్మినీ?" అన్నాడు.

"ఏడు గంటలకు వచ్చాను. మీరుత్వరగా మొహం కడుక్కోండి. కాఫీ తెస్తా"నంది పద్మిని.

"పద్మినీ! నీ కెందుకీ శ్రమ? ఉద్యోగం చేసే నీకు తీరికేది? నువ్విపనులు చేయడం నా కేమాత్రం ఇష్టంలేదు. నువ్వేమనుకున్నా సరే!" అన్నాడు ప్రభాకర్ బ్రష్ పెట్టి తీసుకొని టవల్ మీదవేసుకుంటూ.

"ఆ. ఏం ఫరవాలేదు! జీవితంలో ఒకరి [illegible] ధర్మం

ఉపాధ్యాయుడు—కలియుగం అంతం కావడం ఎప్పుడు జరగదు. అప్పటి సూచనలు ఏమైనా మీరు చదవగా తెలుసు కొన్నవిగాని, విన్నవిగాని చెప్పండిరా.

ఒక విద్యార్థి—చిన్నముద్ద పూర్తిగా నీటిలో మునిగిపోతుందని మా బామ్మ చెప్పిందండీ.

—[illegible] (రాజమండ్రి)

చేసుకోనడంవల్ల కలిగే ఆత్మసంతృప్తిముందు ఈ ఉద్యోగం చాలాచిన్నదిగా కనిపిస్తోంది. ఈ ఉద్యోగంలో చేరడం నా ఉద్దేశం కేవలం డబ్బు సంపాదించడమే కాదు, నా తోటిప్రజలకు నేనుచేయగలిగిన కనీస ఫు 'సోషల్ సర్వీస్' అనుకొంటాను" అంది పద్మిని.

"నీలాంటి నిస్వార్థపరులు ఈలోకంలో చాలా అరుదు పద్మినీ. నీకెలా కృతజ్ఞత చెప్పాలో తెలియడంలేదు," అన్నాడు ప్రభాకర్ అమృతమయమైన ఆమె నవనీత-మృదు-హృదయాన్ని చూచి అశ్చర్యపోతు తూ. పెను ఎడారిలో మృగతృష్ణని చూచి భ్రమించి దగ్గరకుపోయి నిరాశపొందిన వారికి ప్రక్కనే ఒక ఒయాసిస్సు కనిపిస్తే పొందే ఆనందం, సంతృప్తి అతనిలో వెల్లివిరిశాయి. ఇప్పుడు జీవితానికి అర్థం కనిపిస్తోంది. ఈనాడు అంతులేని అఖాతానికి తీరం కనుచూపుమేరలో కనిపించసాగింది.

ప్రభాకర్ మొహంకడుక్కునివచ్చి పద్మిని చేసియిచ్చిన కాఫీ ఎంతో ఆప్యాయంగా త్రాగుతున్నాడు. ఆనాడు పద్మావతి చేసి ఇచ్చిన కాఫీని జ్ఞప్తికి తెచ్చింది. కాఫీ గ్లాసులో పద్మావతి ప్రతిబింబం మెరిసి "నేను మరోరూపంలో అవతరించి మీదగ్గరకు వచ్చాను. గుర్తుపట్టలేదూ?" అన్నట్లు పలికింది. తెగిపోయిన అతని జీవితవీణకు కొత్తతంత్రులు అతికించబడ్డాయి. గావం ఒక శేకాని గాయనిమాత్రం మారింది. అపశ్రుతులు తొలగిపోయి అతని జీవితం మధుర గీతాన్ని వినిపించసాగింది.

"అమృతంలా వుంది కాఫీ" అన్నాడు ప్రభాకర్ పద్మినివైపు చూసి. మీకు అమరత్వాన్ని ప్రసాదించడానికే వచ్చాను అనుకొంది పద్మిని మనసులో.

"ఊరికే అలా అంటారుకాని అదే అమృతం అయితే దేవతలు యిక్కడికి పరిగెత్తుకురారూ?" అంది పద్మిని నవ్వుతూ.

"ఒక దేవతమాత్రం అప్పుడే వచ్చేసింది" అన్నాడు ప్రభాకర్ ఆమె నవ్వుకు శ్రుతి కలిపి తనూ నవ్వుతూ.

ఈ దేవత కోరేది అమృతం ఒక్కటేనా? అనుకొంది పద్మిని.

"బలే చమత్కారులే!" అంది పైకి.

"అది సరేగానీండి, సాయంత్రం మీరు ఇక్కడనే వుండండి. 5 గంటలకు నేను వస్తాను. బజారు వెళ్లి కొన్ని ముఖ్యసామానులు కొనాలి. మరచిపోకండి" అని పద్మిని చేతి వాచీ చూచుకుంది...9 అవుతోంది.

"ఓ. అలాగే!" అన్నాడు ప్రభాకర్. అతనికి వెయ్యి ఏనుగుల బలం వచ్చింది. యింత హుషారుగా అతనెప్పుడూ లేడు.

"ఆఫీసుకు టైం అవుతోంది. యిక వస్తా" నని పద్మిని వెళ్ళిపోయింది. ఆమె చూపే ఆదరణకు అతడు ఉక్కిరిబిక్కిరయ్యాడు.





రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోను 41.75 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గంటలవరకు వినండి.



**PAKCO పాకో** ప్లా-ప్పడ్, కోలు ప్టార్టింగ్, హెడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన వడి
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాష్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు.

Grams: "LAMP" **K. S. SHIVJI & CO.,** (Estd. 1909)

Phone: 3617 పోస్టు బాక్సు నెం. 5, 178, 79 బ్రాడ్వే, మద్రాసు-1

'ఎవరీ పద్మిని' తనకి, ఈమెకి ఏమిటి సంబంధం? ఇది ఏమన్నా ఋణానుబంధమేమో! నిజంగా పద్మిని ఎంత మంచిది! తోటిప్రాణి కష్టాలలోవుంటే చూచి తహతహలాడే ఈమె ఏ దేవతాకుటుంబానికో చెందినదై యుండాలి. తనకు పునర్జన్మ ప్రసాదించిన పుణ్యమూర్తి'...ఆమెనుగూర్చి దీర్ఘాలోచనలో పడిపోయాడు ప్రభాకర్.

## 5

ఆ సాయంత్రమే ప్రభాకర్‌తో బజారు వెళ్ళి అవసరమైన సామానులను కొనిపించింది పద్మిని. ఆనాటినుండి ఆమె రెగ్యులర్‌గా ప్రొద్దున్న, సాయంత్రం అతనికి వంట వండిపెట్టి, తృప్తితో బరువెక్కిన గుండెలతో యింటికి వెళ్ళేది. ఆమెయిల్లుకూడా దగ్గరలోనే అవడంవల్ల ఆమెకి కష్టంలేకపోయింది. ఒకనాడు ఆమె అతనిని సినిమాకు రమ్మని బలవంతంచేసింది. ప్రభాకర్ సినిమాకు వెళ్ళడమే పూర్తిగా మానుకొన్నాడు. అటువంటి మానసోల్లాసకారణమైన వినోదాలులేకపోవడంవల్ల కూడా అతడీవిధంగా 'పెసిమిస్టు'గా మారాడని పద్మిని గ్రహించి కొత్తగా రిలీజ్ అయిన ఒకపిక్చర్‌కి తీసుకొని వెళ్ళింది. అతను సినిమాను వెర్రిఆనందంతో చూస్తున్నాడని ఆమె కనిపెట్టింది. కాని చివరఘట్టంలో అతను సీరియస్‌గా ముఖంపెట్టి ఏదో ఆలోచించడం మొదలుపెట్టాడు. సినిమా అయిన తర్వాత అతనిని "ఎలావుంది షో?" అని ప్రశ్నించింది ఆమె.

# ప్రభాకరుడు

"నాకు నచ్చలేదు. చివర కథానాయకుడు తనని అంతగా ప్రేమించినభార్య చనిపోగానే ఆమెను విస్మరించి ఆమెచెల్లెల్ని వివాహం చేసుకోవడానికి సిద్ధపడడం నాకు బాగుండలేదు. ఇది ప్రకృతివిరుద్ధం" అన్నాడు ప్రభాకర్.

"ఎంత మాత్రం కాదు. లోకంలో ఏభార్య అయినా భర్తసౌఖ్యానికి ఏలోపంవచ్చినా చూచి సహించలేదు. తనని మర్చిపోయి మీ సౌఖ్యానికి ఏలోటూరాకుండా చూసుకోండి అని చనిపోవడంలో అసహజత్వం గాని, ఆమెమాట చెల్లించడంలో భర్తతప్పు గాని ఏమీలేదు" అంది పద్మిని.

"పురుషులో ఆమాత్రం త్యాగంచేసేవారు లేరంటావా?" అన్నాడు ప్రభాకర్ ఉద్రేకంతో.

"లేరని నేననను. కాని దానివల్ల అతనికి గాని, చనిపోయిన భార్యకు గాని ఆత్మశాంతి వుండదు. జీవితాంతం ఒంటరిగా వుండి బ్రతుకు వృథాపూరితం చేసుకొనడం కన్నా మరొకర్ని వివాహమాడితే అతనిజీవితమూ బాగుపడుతుంది. స్వర్గంలోని అతని భార్య ఆత్మక్షోభ తగ్గుతుంది" అన్నది పద్మిని.

ప్రభాకర్ మౌనం వహించి వున్నాడు. అతనిని వేధించేసమస్య ఇన్నాళ్ళకు పరిష్కారం అవడంవల్ల అతనిమనస్సు చాలా తేలికఅయినట్లు ఫీలయ్యాడు. అనుభవం లేకపోయినా పద్మిని మాట్లాడేతీరును అభినందించకుండా వుండలేకపోయాడు ప్రభాకర్.

## 6

పద్మిని ఒకరోజు రాకపోతే ప్రభాకర్ ఒకక్షణం బ్రతకలేడు. ఆమెను చూడకుండా ఒక్కరోజు గడపలేడు. ఇంచుమించు పద్మిని పరిస్థితికూడా అలాగేవుంది. ఎప్పటికప్పుడు తన మనస్సులోని ఆవిషయం (?) ఆమెకు చెప్పేయాలనుకుంటాడు. కాని చెప్పలేకపోతున్నాడు. ఆసాయంత్రం ఆమె వచ్చినప్పుడు ప్రభాకర్ కుర్చీలో కూర్చొని ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ చూస్తున్నాడు. అతనిఅలవాట్లు చాలావరకు మారిపోయాయి. అతనిప్పుడు పద్మిని సహాయంతో నిశ్చలమనస్సును సంపాదించగలిగాడు.

పుస్తకంమూసి ఆమెనుకూర్చోమన్నాడు. ఎదురుగావున్న కుర్చీలో ఆమె కూర్చొంది. ఆమెవైపే చూస్తున్నాడు ప్రభాకర్. ఆమె తొలిసారిగా అతనిముందు సిగ్గుపడింది. తలవంచుకొని చిరునవ్వు నవ్వుకొంటోంది. గిరు దగ్గు దగ్గాడు ప్రభాకర్. ఆమె చటుక్కున తలయెత్తింది. సరాగాలలో అనురాగాలు మ్రోగాయి.

"పద్మా!" అన్నాడు ప్రభాకర్.


ఈ కొత్తసంబోధన ఆమెకు 'ఏమిటోలా' వుంది.

"నిన్ను పద్మా అని పిలిస్తే ఏమైనా అనుకొంటావా?"

అతని ఆంతర్యం గ్రహించింది పద్మిని.


నొప్పిని వెంటనే పోగొట్టుకోండి

స్లోన్స్
బామ్
వాడండి




● కీళ్ల నొప్పులు ● నడుము నొప్పి ● బెణుకులకు

"మీరెలా పిల్చినా నాకిష్టమే" అంది.

"పద్మా! నువ్వు ఇక్కడే వుండి పోకూడదూ. నువ్వు లేకపోతే నాకు ఒక్క క్షణం తోచదు. నా కొక్కడికీ సంపాదన ఎక్కువై పోతోంది. ఉద్యోగం కూడా నేనే ఇక్కడకు వచ్చేయి" అన్నాడు చనువుతో.

"ఇప్పుడు మీకు జరిగే లోటు ఏమిటి?"

"ఎప్పుడూ నా దగ్గర నువ్వు లేకపోవడమే పెద్దలోటు" అన్నాడు. ఆ మాటలు వింటూంటే ... పద్మిని చెక్కిళ్లను ఎర్రని రంగు వేశాయి; ... మెరిసే ఆమె అధరాలపై సన్నజాజుల్లా చిరునవ్వులు దొర్లిపోయాయి. ప్రభాకర్ ... వచ్చి ఆమెకు చక్కిలిగింతలు పెడుతున్నట్లు తోచింది. ప్రభాకర్ లేచి ఆమె దగ్గరగా వెళ్లి చేతులు రెండూ ఆమె కూర్చొన్న కుర్చీ చేతులపై ఆన్చి ఆమె ముఖమునకు దగ్గరగా ముఖమును చేర్చి ఆమె కన్నుల్లోని "అనంతాంబరంపులినీ నీలిమల్ని" చూస్తూ ... ఆమె నిశ్చేష్ట అయింది. జరగబోయేది చూడలేక రెండు కళ్లూ మూసుకొంది.

"పద్మా! నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను" అన్నాడు ప్రభాకర్. ఆ మాటలు ఎక్కడో లోతుల్లోంచి వచ్చాయి. వచ్చి ఆమె అంతరాంతరాల్లో ప్రతిధ్వనిస్తూ అంతరించాయి. స్పర్శను బట్టి శబ్దం తన వీనులకు తగిలేంతల్లో నేత్రాలను విప్పింది. ఆమె వళ్లు ఒకసారి గగుర్పొడిచింది. హృదయం ... గాలుస్తోంది. పట్టుతప్పిన మనస్సును స్వాధీనపరచుకొని అతనితో అన్నది:

"సారీ, ప్రభాకరంగారూ, నేను మీకు చేతనైనంత సహాయం చేయడానికి వచ్చాను గాని ఏ యితర ఉద్దేశం నాకు లేదు. మరొక అందమైన యువతిని చూచి వివాహం చేసుకోండి. నేను మీకు తగను" అంటూ అతని జవాబుకైనా ఎదురు చూడకుండా వెళ్లిపోయింది విసురుగా. నిశ్చబ్దుడైపోయాడు ప్రభాకర్. యిలా జరుగుతుందని అతడూహించలేదు. అనవసరంగా తొందరపడ్డానని చింతించాడు. ఆమె సుకుమార హృదయాన్ని నిష్కారణంగా గాయపరచాడుతను. తన పాపానికి నిష్కృతిలేదు. ఏ ముఖం పెట్టుకొని రేపు ఆమెను చూడగలడు? యిక తను ఒక క్షణం ఇక్కడ వుండలేడు అని బాధపడ్డాడు.

ప్రొద్దున్నే ఆమె వచ్చేసరికి సామానులు సర్దిపెడుతున్నాడు. ఆమె ఆశ్చర్యపోయింది.

"ఎక్కడికి ప్రయాణం?" అంది పద్మిని నిన్న నేమీ జరగనట్లే. అతను మాట్లాడలేదు. అతని పనేదో అతను చేసుకుపోతున్నాడు.

"మీరెక్కడికీ వెళ్లడానికి వీల్లేదు" అంది పద్మిని గట్టిగా.

"పద్మా! దేవతలమధ్య మనుష్యులు బ్రతకలేరు. ఎందుకు ఇక్కడ వుండి నేను. నన్ను వెళ్లనీ?" అన్నాడు ప్రభాకర్ శూన్యంలోకి చూస్తూ.

"ఎక్కడకు వెళ్తారు?"

"ఏమో నాకు తెలియదు. నేను బాగా అర్థం చేసుకున్నాననుకొన్న వ్యక్తి నన్ను అపార్థం చేసుకొంది. ఆమె నిరాదరణ చూపి నే నా కీ లోకంలో ఉండడానికే అర్హత లేదు" అతని హృదయం పడే బాధను అతని మాటలు అనువదించాయి.

"ఆగండి మీరే గెలిచారు. మీ అనురాగం ఎటువంటిదో తెలుసుకోవాలని ఈ చిన్న పరీక్ష పెట్టాను. మీకు బాధ కలిగిస్తే నన్ను క్షమించండి. నిన్న కఠినంగా ప్రవర్తించినందుకు ఏమీ అనుకోకండి. ఇన్నాళ్ళు మీకు సేవ చేసి మిమ్మల్ని బాగా అర్థం చేసుకొన్న నేను మిమ్మల్ని గాక మరెవర్ని..." మిగతా మాటలు ఆనందబాష్పాలుగా మారి ఆమె కన్నుల్లో నిలిచాయి.

అక్కడ పడేసి అమాంతంగా వచ్చి ఆమెను గాఢంగా కౌగిలించుకొన్నాడు.

"అమ్మ దొంగా! ఎంత నాటకమాడావు? ఇంకా నేను నిజమే అనుకొన్నాను. యూ మిశ్చివస్ గరల్!" అన్నాడు ఆమె పాల బుగ్గని మృదువుగా గిల్లుతూ.

ఆనందం అనే మాటకు పూర్తిగా అర్థం తెలుసుకొంటోంది పద్మిని ఈరోజున. కొన్ని క్షణాలు గడిచాయి అలా.

"రేపు నువ్వు వచ్చేటప్పుడు ఆఫీసులో వున్న కవర్లన్నీ పట్టుకొనిరా" అన్నాడు ప్రభాకర్.

"మళ్లీ మొదలు పెట్టారూ. మీకు మీరే వ్రాసుకోవడానికా?" అంది నవ్వుతూ.

"అది పూర్వజన్మలో. యీ జన్మ వేరు. యీ ప్రభాకర్ వేరు. నేను ఆలోచించేది మన వివాహ విషయం. మా మిత్రులకీ నీవాళ్ళకీ ఆ విషయం వ్రాయవద్దూ మరి! మన పెళ్లి కొండపై జరగాలి. ఏమంటావు?"

ఒకసారి మనస్సులో ఆ ఏడుకొండల తెల్లబోయిన ప్రభాకరం వెడ్డింగ్, పెట్టె, బాడ్మి తలచుకొంది పద్మిని. ★




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. ఖర్చులు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-18) Jullundur City.



## చదవాలి-సుఖపడాలి

దాంపత్య జీవితంలో బలహీనులయి, బాధపడుతున్నవారిని ఉద్ధరించుటకు ప్రముఖ డాక్టర్లు కనుగొన్న కొన్ని అమూల్య రహస్యాలు "జీవిత రహస్యాలు" పుస్తకంలో ఉన్నాయి. ఇంకా అందులో ఒక బంతు ధాతువుకు 80 బంతుల రక్తం వ్యయమవుతుందనేది అబద్ధమని ఎలా నిరూపించారు, బీజాల వదులువల్ల ఫలితాలు, వాటిలో దోషాలువల్ల బుద్ధి వరిబీజాలు, సుఖవ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోవడానికి కనుగొన్న మార్గాలు, కుటుంబ నియంత్రణమార్గాలు. యింకా మీ జీవితంలో వెంటనే తెలుసుకోవలసిన అన్ని సంగతులు, "జీవిత రహస్యాలు' అనే ఈ తెలుగు పుస్తకంలో వున్నాయి. వెల రు. 3 50 పోస్టు ఖర్చు ఉచితం. ఇక క్రిందిచోటే దొరుకును. 'దేశసేవ ప్రచురణలు, అశోకనగరు. విజయవాడ,' ఆంధ్రదేశానికి వి. పి. పోస్టుద్వారా మాత్రమే పంపబడును.